# అక్షర వెలుగు

**AKSHARA VELUGU** తెలుగు దిన పత్రిక

aksharavelugudaily@gmail.com
8985893382

సంపుటి - 01 | సంచిక-1 | బుధ వారం ఏప్రిల్ , 20.04. 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | తెలంగాణ రాష్ట్రం | పేజీలు - 4 | వెల రూ. 5

Published from Nalgonda www.aksharavelugu.com


## కేసీఆర్‌తో
# కలిసి పనిచేయడం కష్టం

- ప్రజాస్వామ్యంగా ఎన్నికై నియంతలుగా మారుతున్నారు
- సిఎంల తీరుపై తమిళసై ఘాటు వ్యాఖ్యలు
- తాను ఇద్దరు సిఎంలతో పనిచేస్తున్నానని వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్‌తో కలిసి పనిచేయడం చాలా కష్టమని గవర్నర్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైనా సీఎంలు నియంతలుగా మారుతున్నారని, ఇద్దరు సీఎంలతో కలిసి పనిచేస్తున్నా... ఇద్దరూ భిన్నమైనవారని గవర్నర్ అన్నారు. ఇది ప్రజాస్వామ్యనికి మంచింది కాదని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో విభేదాలు ఉన్న మాట వాస్తవమే అయినా... ఆ పరిస్థితిని తాను కోరవటంలేదని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు... అధికార పార్టీకి విరుద్ధమైన నిర్ణయాలు సైతం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. చర్చల ద్వారా పరిష్కరించుకోవాల్సిన సమస్యను... వ్యక్తిగతంగా కించపర్చే విధంగా ప్రవర్తించటం సరికాదన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు గానూ అందరం కలిసి సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. సీఎం చేసే అన్ని సిఫార్సులను గవర్నర్ ఆమోదించాలని లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ పరిధికి లోబడి గవర్నర్ విధులు నిర్వర్తిస్తారని చెప్పారు.ఏదైనా విభేదించగానే ప్రభుత్వం వివాదం చేయటం సరికాదని... అన్నింటినీ వ్యక్తిగత వ్యవహారాలకు ఆపాదించవద్దని గవర్నర్ చెప్పారు. ప్రోటోకాల్ పాటించకపోవడం సరికాదని పునరుద్ఘాటించారు. పరస్పర చర్చలు, అవగాహనతో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. తమిళనాడు, తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ విందును బహిష్కరించాయని.. గవర్నర్‌ను ఒక పార్టీకి చెందిన వారిగా చూడటం సరికాదని అన్నారు. ప్రతి ఒక్కరికి భావప్రకటన స్వేచ్ఛ ఉంటుందని... ఒకరు తమ అభిప్రాయం చెప్పగానే విమర్శించడం సరికాదని తమిళిసై తెలిపారు. నాకు వ్యక్తిగతంగా గౌరవం ఇవ్వాలని ఆశించటంలేదు. రాజ్యాంగ వ్యవస్థలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుంది. నేను ఇంతకుముందే చెప్పాను... నేను అహంకారం ఉన్న వ్యక్తిని కాను. శక్తిమంతమైన వ్యక్తినని. అన్ని విభేదాలు మర్చిపోయి ప్రజలకు సేవలందించేందుకు కలిసి పనిచేద్దాం. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు కొన్నిసార్లు అధికార పార్టీకి విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. అన్నింటిని ఆమోదించాలని ఎక్కడాలేదు. అలాంటి పరిస్థితుల ప్రభావం మన సంబంధాలపై ఉండొద్దని కోరుతున్నాను. ఎంతో ఆప్యాయతో పంపిన ఆహ్వానాలను గౌరవించాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులను నేను విజ్ఞప్తి చేస్తున్నాను. విందులకు పిలిచినప్పుడు ఆహ్వానాలను బహిష్కరించటం అనేది అనవసర రాద్ధాంతం. వ్యక్తిగత ఆహ్వానాలను రాజకీయాలతో ఆపాదించాల్సిన అవసరంలేదు. అన్ని విషయాలపై కూర్చుని చర్చించుకుని.... ప్రజా సంక్షేమం కోసం పాటుపడదామని కోరుతున్నాను. తెలంగాణ ముఖ్యమంత్రి స్నేహపూర్వకమైన వ్యక్తి కాదని నేను చెప్పటంలేదు. కానీ... ఆయనతో విభేదాలు ఉన్న మాట మాత్రం వాస్తవం. నేను ఆ విభేదాలను కోరుకోవటంలేదు. మొదట్లో నేను చంద్రశేఖర్‌రావును కలిసినప్పుడు ప్రతిపాదించిన ఆయుష్మాన్‌భారత్‌ను ఆయన అంగీకరించారు. మా పరస్పర చర్చల ఫలితంగా ప్రజలకు సైతం మేలు జరిగింది. ఇప్పుడు కూడా ఆయనను ఆహ్వానిస్తున్నాను. ఇలాంటి విభేదాల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందనేది నా ఉద్దేశం అని అన్నారు.



మంగళవారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నూతన సెక్రటేరియట్ నిర్మాణ ప్రదేశానికి వెళ్లి, అక్కడ పనులు జరుగుతున్న తీరును కూలంకశంగా, సూక్ష్మంగా పరిశీలించారు. తొలుత బిల్డింగ్ ఫ్లోర్ల నిర్మాణ సరళిని పరిశీలించిన సీఎం, పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మంత్రులు, అధికారులు ఉన్నారు. **2**

# మతం పేరిట చిచ్చు పెడితే ఉక్కుపాదంతో అణచివేస్తాం

- శాంతిభద్రతల విషయంలో వెనక్కి తగ్గేది లే
- విధ్వంసకర శక్తుల పట్టల అప్రమత్తంగా ఉండాల్సిందే
- పాతబస్తీలో పలు అభివృద్ధి పనలుకు కెటిఆర్ ప్రారంభోత్సవాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో మతం పేరిట ఎవరైనా చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కులం, మతం పేరు మీద రాజకీయం చేసే విధ్వంసకర శక్తులను, చిల్లరమల్లర వ్యక్తులను ఒక కంట కనిపెట్టాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో రూ. 495 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లోనే కాదు, రాష్ట్రంలో కూడా మతం పేరిట రాజకీయాలు చేయలేదన్నారు. పనికిమాలిన పంచాయతీలు లేవని కూడా స్పష్టం చేశారు. కులాలు, మతాల పేరిట ప్రజల మధ్య చిచ్చు పెట్టలేదు. ఆ చిచ్చులో చలిమంటలు కాచుకునే ప్రయత్నం ఎప్పుడూ చేయలేదు.. చేయబోమని తేల్చిచెప్పారు. కొన్నేండ్ల క్రితం హైదరాబాద్‌లో ప్రతి ఏడాది ఐదు నుంచి పది రోజుల పాటు కర్ఫ్యూ విధించేవారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో శాంతిభద్రతలను పటిష్టంగా కాపాడుకుంటున్నామని తెలిపారు. మతం పేరిట ఎవరైనా చిచ్చు పెట్టే ప్రయత్నం చేసినా ఉక్కుపాదంతో అణచివేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒకే ఒక్క రోజు రూ. 495 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని కేటీఆర్ తెలిపారు. ఓల్డ్ సిటీ, న్యూ సిటీ అనే తేడా లేకుండా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో మోజాంజాహీ మార్కెట్‌ను చూసి బాధపడేవాళ్లం. ఇప్పుడు మోజాం జాహీ మార్కెట్‌ను అభివృద్ధి చేశామన్నారు. కులీకుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం. వారసత్వ సంపదను కాపాడుకుంటామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పుడు ఏ ఎలక్షన్స్ లేవు. ఏ ఎన్నికలు లేకపోయినా..రూ. 495 కోట్లతో ఇన్ని అద్భుతమైన కార్యక్రమాలు చేపట్టామంటే.. పాతబస్తీ అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కొన్ని మెట్రో నగరాల్లో తాగునీటికి కష్టాలు ఉన్నాయి. హైదరాబాద్‌లో మాత్రం తాగునీరు, విద్యుత్‌కు ఇబ్బంది లేదన్నారు.

# ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులకు అస్వస్థత



**నల్గొండ, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** దామరచర్ల మండలంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఫుడ్ పాయిజన్ కావటంతో విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు డాక్టర్లు తెలిపారు. స్కూల్లో పెట్టే ఆహారం బాగోలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంట సరిగా చేయడంలేదని, తినలేకపోతున్నామని వాపోయారు. తరచూ వాంతులవుతున్నాయని తెలిపారు. వంట చేసే వ్యక్తి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థులు చెబుతున్నారు. వెంటనే అతనిపై చర్యలు తీసుకుని తమను వేధించకుండా చూడాలని కోరారు.

## నేడు హన్మకొండలో మంత్రి కెటిఆర్ పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మంత్రి పర్యటనను పర్యవేక్షించిన మంత్రులు
- భారీగా ఏర్పాట్లు చేస్తున్న పార్టీ నేతలు

2

## గవర్నర్‌ను అవమానించడం దారుణం

- ఆమెను ప్రోటకాల్ కల్పించకుండా అవమానిస్తారా
- కమ్మం ఘటనలో పువ్వాడను బర్తరఫ్ చేయాలి
- మీడియా సమావేశంలో రేణుకా చౌదరి డిమాండ్

2

## సాయిగణెశ్ ఆత్మహత్య వ్యవహారంపై బిజెపి సీరియస్

- కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించిన అమిత్ షా

2

## ధాన్యం సేకరణపై సిఎం కెసిఆర్ ఆరా

ఇబ్బందులు రాకుండా ముందుకు సాగాలని ఆదేశం
కొనుగోలు కేంద్రాల ప్రారంభంపై మంత్రి వివరణ

2

# మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

### రెండువేలు దాటిన కేసుల సంఖ్య

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు వెయ్యిలోపు, తర్వాత వెయ్యికిపైగా పెరిగిన కేసులు.. ఇప్పుడు ఏకంగా రెండు వేలు దాటాయి. ఆదివారంతో పొలిస్తే సోమవారం కేసుల సంఖ్య దాదాపు 90 శాతం పెరిగింది. మరణాలు కూడా రెండొందలు దాటాయి. తాజాగా ఒక్కరోజులో 2,183 మందికి కరోనా సోకిందని ఆరోగ్యశాఖ వెల్లడించింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య 4.30 కోట్లకు పైగా పెరిగాయి. గత 24 గంటల్లో 214 మరణాలు నమోదయ్యాయి. ఇందులో 212 మరణాలు కేరళలో రికార్డయ్యాయి. మరణాల సంఖ్యను సవరించడంతో ఈ సంఖ్య పెరిగిందని అధికారులు తెలిపారు. రికవరీ రేటు 98.76శాతంగా ఉంది. డైలీ పాజిటివిటీ రేటు 0.31శాతం నుంచి 0.83 నికి పెరిగింది. వీక్లీ పాజిటివిటీ రేటు 0.32?, డెత్ రేటు 1.21శాతంగా ఉంది. యాక్టివ్ కేసుల్లో కొద్దిగా తగ్గుదల కనిపించింది. ఆదివారం 11,558 యాక్టివ్ కేసులు ఉండగా, సోమవారం ఆ సంఖ్య 11,542కు తగ్గింది. వైరస్ నుంచి ఇప్పటివరకు 4.25 కోట్ల మందికిపైగా కోలుకున్నారు. కేసుల సంఖ్య తగ్గడంతో దేశంలోని ఏ ఒక్క రాష్ట్రం కూడా కరోనా రూల్స్‌ను అమలు చేయడం లేదు. ప్రస్తుతం కేసుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రజలు మాస్కులు ధరించాలని కోరుతున్నారు. దీంతో ఉత్తరప్రదేశ్‌లో మాస్క్‌ను కంపల్సరీ చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. రాజధాని లక్నోతో పాటు ఢిల్లీకి సరిహద్దులో ఉన్న 6 జిల్లాల ప్రజలు కచ్చితంగా మాస్క్‌ను ధరించాలని చెప్పింది. ఢిల్లీ సరిహద్దు జిల్లాల్లో ప్రస్తుతం కేసులు పెరుగుతున్నాయని, దీంతో ప్రజలందరూ మాస్క్‌ను ధరించాలని సీఎం యోగి సూచించారు.

# ప్రతిష్టాత్మకంగా రాహుల్ వరంగల్ పర్యటన

### భారీగా ఏర్పాట్లు చేసేందుకు కాంగ్రెస్ సన్నద్ధం
### 22న వరంగల్‌లో పర్యటించనున్న రేవంత్,కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** తెలంగాణపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన రాహుల్ గాంధీ.. త్వరలోనే రెండు రోజుల పాటు రాష్ట్రంలోపర్యటించనున్నారు.. ఆయన పర్యటనలో వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకుకాంగ్రెస్ పార్టీ సిద్ధం అవుతోంది.. ఇక, రాహుల్ పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టి.పీసీసీ.. ఏర్పాట్లపై దృష్టిసారించిది.. అందులో భాగంగా.. ఈ నెల 22న వరంగల్‌లో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, స్టార్ కంపెయినర్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ ఇతర ముఖ్య నాయకులు పర్యటించనున్నారు. 22న ఉదయం 11 గంటలకు ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో మే 6న జరగనున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సభాస్థలి (రైతు సంఘర్షణ సభ) పరిశీలించనున్నారు.. రాహుల్ గాంధీ సభ విజయవంతానికి క్షేత్ర స్థాయిలో పర్యటించనున్నారు.. సభా స్థలి పరిశీలన అనంతరం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులతో సభ విజయవంతానికి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు.. ఈ నెల 21న ఉదయం 11 గంటలకు ఖమ్మంలో జిల్లా నాయకులతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించబోతున్నారు. ఖమ్మం ఉమ్మడి జిల్లా నాయకులతో వరంగల్‌లో జరగనున్న రాహుల్ గాంధీ సమీక్ష నిర్వహించబోతున్నారు.. సభ విజయవంతం చేసేందుకు కృషి చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వనున్నారు. ఇక, 23న మధ్యాహ్నం 3 గంటలకు గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగబోతోంది? టీపీసీసీ, పీఏసీ, డీసీసీ, అనుబంధ సంఘాలు, అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గ కో ఆర్డినెటర్లు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం జరగనుంది. మొత్తంగా రాహుల్ గాంధీ సభ విజయవంతం చేయడం.. పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపే విధంగా ముందుకు సాగుతున్నారు తెలంగాణ కాంగ్రెస్ నేతలు.

# మట్టిని కాపాడుకుందాం..మొక్కను బతికిద్దాం

**ఈషా ఫౌండేషన్‌తో కలసి సేవ్ సాయిల్ ఉద్యమం ● ఎంపి సంతోష్ కుమార్ వెల్లడి**



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** మనిషికైనా, మొక్కకైనా మట్టే ప్రాణధారం అని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఎంపీ సంతోష్ కుమార్‌ను ఈశా ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి.. సద్గురు ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ సాయిల్ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. త్వరలోనే హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఈశా ఫౌండేషన్ నిర్వహించే సేవ్ సాయిల్ ఉద్యమ కార్యక్రమానికి ఎంపీ సంతోష్ కుమార్‌ను ఆహ్వానించారు. సేవ్ సాయిల్ ఉద్యమానికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. గచ్చిబౌలిలో నిర్వహించే కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. పుడమి పచ్చదనం పెంచడమే లక్ష్యంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని 2018లో ప్రారంభించామని తెలిపారు. ఈ ఉద్యమం నేడు హరిత కార్యక్రమాల్లో గొప్ప విప్లవంగా మారి, అనుకున్న లక్ష్యాన్ని చేరిందని ఈశా ఫౌండేషన్ సభ్యులకు వివరించారు. మనిషికైనా, మొక్కకైనా మట్టే ప్రాణాధారమనీ, మట్టికి ? మొక్కకు అవినాభావ సంబంధం ఉందన్నారు. అందుకే మట్టిని కాపాడుకుందాం ? మొక్కను బతికించుకుందాం అని ఎంపీ సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.

# రోగుల సహాయకులకు రు.5లకే భోజనం

- నగరంలోని 18 ఆస్పత్రుల్లో సౌకర్యం
- మూడుపూటా అందుబాటులో భోజనం
- హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్ట్‌తో ఒప్పందం
- సిఎం కెసిఆర్ ఆదేశాలతో నిర్ణయం తీసుకున్నామన్న మంత్రి హరీష్



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం తన ఉదార స్వభావాన్ని చాటుకుంది. రోగుల వెంట వచ్చే సహాయకులకు ఆయా ఆస్పత్రుల వద్ద షెల్టర్లు కట్టించాలని చెప్పిన సీఎం కేసీఆర్.. మరో గొప్ప నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ నగరానికి ఇతర జిల్లాల నుంచి మెరుగైన వైద్యం కోసం రోగులు, వారి సహాయకులు వస్తుంటారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారు రోజుల తరబడి నగరంలోనే ఉండాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే రోగులకు, వారి సహాయకులకు ప్రభుత్వం ఉచితంగా నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించేందుకు ముందుకు వచ్చింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగి సహాయకులకు రూ. 5 భోజనం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ రాయితీ భోజనానికి ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 38.66 కోట్లు ఖర్చు చేయనుంది. దాదాపు 20 వేల మందికి ఈ భోజన సదుపాయం కలగనుంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లోని రోగులకు, సహాయకులుగా వచ్చే వారికి ప్రభుత్వం రూ. 5 లకే నాణ్యమైన భోజనం

2

# సంపాదకీయం

## బిజెపి లక్ష్యంగా వ్యూహాలు పన్నుతున్న ప్రాంతీయ నేతలు

దేశంలో హింసాత్మక రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దూకుడు రాజకీయాలు పెరిగాయి. తెలంగాణ, ఎపి, బెంగాల్లో గత కొంతకాలంగా పరస్పర దాడులతో రాజకీయాలు వేడెక్కిస్తున్నారు. ప్రధానంగా బిజెపి ప్రాంతీయ పార్టీలున్న చోట ఘర్షలు సృష్టిస్తోంది. అలాగే ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి పాలనను లక్ష్యంగా చేసుకుని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో దాడుల కు కూడా వెనకాడడం లేదు. బెంగాల్లో ప్రశాంత్ కిషోర్ సూచనల మేరకు తృణమూలు దాడులకు తెగించింది. హత్యలకు కూడా వెనకాడలేదు. ఇప్పటికీ బెంగాల్లో హత్యా రాజకీయాలు సాగుతున్నాయి. కర్నాటకలో హిజాబ్ వివాదం తెరపైకి తీసుకుని వచ్చారు. దానిని దేశవ్యాప్తంగా తీసుకుని రావాలని చూశారు. ఇదే పద్దతి ఇప్పుడు తెలంగాణలోనూ మొదలయ్యింది. విమర్శలతో పాటు దాడుల రాజకీయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అంతెందుకు మైనార్టీలను బుజ్జగించే ప్రయత్నంలో ప్రతి చర్యను విమర్శిస్తున్నారు. బండి సంజయ్ యాత్రలో దాడులకు తెగించడం, కాంగ్రెస్ తదితర పార్టీలు ఆందోళనలు చేయకుండా అరెస్టులు చేసి బెదిరించడం వంటి ఘటనలు చూస్తున్నాం. ఇకపోతే శ్రీరామ నవమి వేడుకలు, హనుమజ్జయంతి ఊరేగింపు సందర్భంగా పలు రాష్ట్రాల్లో చోటుచేసుకున్న ఘర్షణలు, రాళ్ల దాడుల ఉద్రిక్తతల ప్రభావం ఇంకా కొనసాగుతోంది. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్, గుజరాత్‌సహా దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్రల్లో తలెత్తిన వివాదాలు ముదురుతున్నాయి. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ పట్టణంలో రామనవమి సందర్భంగా జరిగిన ఘర్షణల్లో ఓ వ్యక్తి మృతిచెందిన విషయం వెలుగులోకి వచ్చింది. అప్పుడు ఎస్పీకి సైతం బుల్లెట్ గాయమైంది. కాగా, వివాదం అనంతరం అదృశ్యమైన ఇబ్రేష్ ఖాన్(30) మరుసటి రోజు చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. గుజరాత్‌లో బైక్‌ల ప్రమాదం.. వర్గ వివాదంగుజరాత్‌లోని వడోదరలో రావ్‌పురా ప్రాంతంలో ఆదివారం రాత్రి రెండు వర్గాలకు చెందిన వ్యక్తుల బైక్‌లు ఢీకొన్నాయి. అనంతరం సమీపంలోని కరేలిబాగ్‌లో అల్లర్లు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న 19 మందితో పాటు ప్రమాదానికి గురైన బైక్‌లపై ఉన్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. కాగా, గుజరాత్‌లోని వెరావల్ పట్టణంలో హనుమజ్జయంతి ర్యాలీ సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. మహారాష్ట్ర అచలాపూర్‌లో కర్ఫ్యూమహారాష్ట్రలోని అమరావతి జిల్లా అచలాపూర్‌లో మతపరమైన జెండాలను ఎగురవేయడంతో ఉద్రిక్తత నెలకొంది. వీటిని తొలగించే అక్రమంలో ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. దీంతో పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. పట్టణంలో సోమవారం కర్ఫ్యూ విధించారు. మొత్తం 22 మందిని కస్టడీలోకి తీసుకున్నారు. ఏటా ఈ గేట్‌లపై పండుగల సందర్భంగా వివిధ మతాల జెండాలను ఏర్పాటు చేస్తుంటారని.. ఆదివారం మాత్రం సంఘ వ్యతిరేక శక్తులు వాటిని తొలగించే యత్నం చేయడంతో వాగ్వాదం చోటుచేసుకుందని పోలీసులు చెప్పారు. నవమి, హనుమజ్జయంతి సందర్భంగా రాష్ట్రాల్లో చోటుచేసుకున్న మత హింసపై కోర్టు పర్యవేక్షణలో లేదా విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ)కు బదిలీ చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో మూడు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. రాజస్థాన్, ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో అల్లర్లపై సుప్రీ మాజీ చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలో విచారణకు మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ పిల్ వేశారు. కేరళ వరుస హత్యల కేసుల్లో కుట్ర కోణంకేరళ పాలక్కడ్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న రెండు వరుస హత్యల కేసుల్లో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా(పీఎఫ్‌ఐ)–సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ), జోక్యం ఉందని పోలీసులు తెలిపారు. ఈ రెండు హత్యల వెనుక కుట్ర కోణం ఉందని పేర్కొన్నారు. అక్కడ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను అడపదదడపా హత్యలకు గురి చేస్తున్నారు. హనుమజ్జయంతి సందర్భంగా వాయువ్య ఢిల్లీ జహంగిర్ పురిలో జరిగిన ఘర్షణలపై మరో 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో ఇరు వర్గాలకు చెందిన వారూ ఉన్నారని.. ఢిల్లీ పోలీస్ కమిషనర్ రాకేశ్ ఆస్థానా తెలిపారు. నిందితుల నుంచి ఐదు తుపాకులు, ఐదు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. మొత్తంగా శాంతిని కాపాడాల్సిన పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపిస్తున్నాయి. పరస్పరం దాడులకు దిగుతున్నారు. దీంతో ప్రజల్లో భయాందోళనలను సృష్టిస్తున్నారు. ఇలాంటి ఘటనల్లో పోలీసులు స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారనా అన్నది అనుమానమే. నిజానికి అల్లర్లో ఎవరి ప్రమేయం ఉన్నా కఠినంగా శిక్షించాలి. మరోమారు ఇలాంటి అల్లర్లు, దాడులు, హత్యలు జరక్కుడా చర్యలు తీసుకోవాలి. ఇదిలావుంటే కేంద్రంలోని బిజెపి లక్ష్యంగా ప్రాంతీయ పార్టీలు పోరాడుతున్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికలతో పాటు ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎన్నికలపై దృష్టి సారించాయి. ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్ శిబిరంలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో ఆయన కాంగ్రెస్‌కు వ్యూహరచన చేసే పనిలో పడ్డారు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## పత్రికా ప్రకటనలు జారీ చేయాలని ఎడిటర్స్ వినతి

**స్పందించిన ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, సంయుక్త సంచాలకులు డి.ఎస్.జగన్**

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో పత్రికా సమస్యలపై చర్చించేందుకు, పత్రికా ప్రకటనల కొరకు ఎడిటర్ అంతా కలిసి ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో బేటీ అయ్యారు. మ్యాగజైన్స్‌కు క్రమం తప్పకుండా ప్రకటనలు జారీ చేయాలని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు తమ సమస్యలను దృష్టికి తీసుకుపోవడంతో సానుకూలంగా స్పందించారు. తక్షణమే అధికారులకు ఫోన్ చేసి మ్యాగజైన్స్ ప్రకటనలపై ఆరా తీశారు. కమీషనర్ దృష్టికి తీసుకువెళ్ళాలని అధికారాలకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పత్రికా ఎడిటర్స్ కలిసి సంయుక్త సంచాలకులు డి.యస్. జగన్‌ను కలిసి మ్యాగజైన్స్‌కు ప్రకటనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డి.ఎస్. జగన్ స్పందించి కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళి మ్యాగజైన్స్‌కు న్యాయం చేసే విధంగా చూస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు యూసఫ్ బాబా, సమ సమాజం పత్రిక ఎడిటర్ జి.పృధ్విరాజు, అమేజింగ్ తెలంగాణ ఎడిటర్ రమేష్ కుమార్, క్రాంతి తేజ పత్రిక ఎడిటర్ యాదగిరి, శాసన సభ పత్రిక ఎడిటర్ వెంకటేష్, మీడియా ఫోకస్ పత్రిక ఎడిటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







## సాయిగణెష్ ఆత్మహత్య వ్యవహారంపై బిజెపి సీరియస్

**ఖమ్మం, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** ఖమ్మంలో ఆత్మహత్య చేసుకున్న సాయిగణెళిష్ కుటుంబానికి అండగా ఉంటామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. ఉదయం సాయిగణెళిష్ అమ్మమ్మ సావిత్రి, చెల్లి కావేరితో ఫోన్లో మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. సాయి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆత్మహత్య ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని చెప్పారు. సాయిగణెళిష్ మృతిపై సీబీఐ విచారణ జరపించాలని కుటుంబ సభ్యులు కోరారు. బీజేపీ కార్యకర్త సాయి గణెళిష్ ఆత్మహత్య వ్యవహారం మరింత రచ్చగా మారుతోంది. ఈనెల 14న ఆత్మహత్యాయత్నం చేసిన సాయి గణెళిష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.. అయితే, ఆత్మహత్యాయత్నం తర్వాత మీడియాకు సాయి గణెళిష్ చెప్పిన మాటలు సంచలనంగా మారాయి. మంత్రి పువ్వాడ అజయ్‌తో పాటు పోలీసులపై ఆరోపణలు చేశాడు సాయి.. దీంతో.. ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది. అయితే, ఈ కేసులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రంగంలోకి దిగారు. సాయి గణెళిష్ కుటుంబాన్ని ఫోన్‌లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పరామర్శించారు.. బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి.. సాయి గణెళిష్ ఇంటికి వెళ్లి.. గణెళిష్ అమ్మమ్మతో ఫోన్‌లో మాట్లాడించారు.. ఫోన్‌లో ఆ కుటుంబాన్ని ఓదార్చిన అమిత్‌షా.. భరోసాగా ఉంటామని హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఆత్మహత్య చేసుకున్న సాయి గణెళిష్ అమ్మమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో ఇంతవరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ పొంగులేటి సుధాకర్‌రెడ్డి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు.. ఈ కేసులో బాధితులకు అండగా ఉంటామని అమిత్‌షా హామీ ఇచ్చినట్టు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు.



## రోగుల సహాయకులకు రు.5లకే భోజనం

(మొదటి పేజీ తరువాయి..) అందించేందుకు హరేకృష్ణ మూమెంట్ చారిటబుల్ ట్రస్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పంద పత్రాలపై ప్రభుత్వం తరపున టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ, హరే కృష్ణ మూమెంట్ సంస్థ కలిసి సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు హైదరాబాద్‌లోని 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు, వారి సహాయకులకు మూడు పూటలా భోజనం పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాణ్యమైన భోజనం అందించే హరే కృష్ణ మూమెంట్ సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రోగుల సహాయకులు రూ. 5 చెల్లిస్తే, మిగతా రూ. 21.25 లను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందిస్తామన్నారు. వారం పది రోజుల్లో భోజన సౌకర్యం అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ ఏర్పాటు చేయడం జరుగుతుంది. జీహెచ్‌ఎంసీలో రూ. 5 లకే అన్నపూర్ణ కేంద్రాల ద్వారా ఇప్పటికే పేదలకు ఎలా భోజన సౌకర్యం అందుతుందో, అదేరీతిలో ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద ఈ సౌకర్యం వారం పదిరోజుల్లో అందుబాటులోకి రానుంది. ఉదయం పెరుగన్నం, పులిహోర, వెజిటబుల్ పలావ్, సాంబర్ రైస్‌తో పాటు పచ్చడి అందిస్తారు. మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్‌లో అన్నం, సాంబర్ లేదా పప్పు, పచ్చడి, సబ్జీ వంటివి వడ్డిస్తారు. డిస్పోజబుల్ ప్లేట్, వాటర్ గ్లాస్ సైతం అందించబడుతుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఉస్మానియా, నిమ్స్, గాంధీ, నీలోఫర్, సరోజినీ దేవి కంటి ఆస్పత్రి, పెట్ల బురుజు మెటర్నిటీ ఆసుపత్రి, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి, ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్, కోఠి ఈఎన్‌టీ, నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి, కోఠి మెటర్నటీ ఆస్పత్రి, గచ్చిబౌలిలోని టిమ్స్, కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి, మలక్‌పేట ఎంఎన్ ఏరియా ఆస్పత్రి, గోల్కొండ ఏరియా ఆసుపత్రి, వనస్థలిపురం ఏరియా ఆస్పత్రి, కొండాపూర్ ఏరియా ఆస్పత్రి, నాంపల్లి ఏరియా ఆస్పత్రుల్లో భోజన సౌకర్యం కల్పించనున్నారు.



## మతం పేరిట చిచ్చు పెడితే ఉక్కుపాదంతో అణచివేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)పాతబస్తీలో అవసరమైన చోట రోడ్లను విస్తరిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని పాతబస్తీతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న నోటరీ సమస్యను పరిష్కారిస్తామని కేటీఆర్ తెలిపారు. జీవో నం 58, 59 తెచ్చి లక్ష మందికి హైదరాబాద్‌లో పట్టాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని అభివృద్ధి చేస్తున్నాం. పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లా ప్రజలకు ఈ హాస్పిటల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో ప్రభుత్వ వైద్య సదుపాయాలను పెంచుతున్నామని కేటీఆర్ తెలిపారు.రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ నగరంలోని పాతబస్తీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి మహ్మూద్ అలీతో కలిసి మంగళవారం శ్రీకారం చుట్టారు. రూ.495కోట్ల విలువైన ఆరు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. మీర్‌ఆలం చెరువు వద్ద మ్యూజికల్ ట్రైన్‌ను కేటీఆర్ ప్రారంభించారు. అలాగే ఎస్‌టీపీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాలాపత్తర్‌లో పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పారిశుధ్య కార్మికులకు జీతాలను రూ.8వేల నుంచి రూ.17వేలకు పెంచినట్లు చెప్పారు. అలాగే రూ.108కోట్ల వ్యయంతో పూర్తి చేసిన బహదూర్‌పుర ఫ్లై ఓవర్, రూ.35కోట్ల తో చార్మినార్ వద్ద ముర్గీచౌక్ పునరుద్ధరణ, రూ.30కోట్లతో సర్దార్ మహల్ అభివృద్ధి, రూ.297.30 కోట్లతో కార్వాన్ నియోజకవర్గంలో సీవరేజీ పనులకు శంకుస్థాపన చేసారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం సంధ్భంగా సర్దార్ మహల్‌ను అభివృద్ధి చేసుకుంటున్నా మన్నారు. రూ.109 కోట్లతో బహదూర్ పురా ల్ ఓవర్‌ను నిర్మాంచామని అన్నారు. మిరాలం చెరువు వద్ద ఎస్‌టీపీ నిర్మాణానికి శంకుస్థాపన, ట్రాన్సుర్ స్టేషన్, కలెక్షన్ పాయింట్‌ను ప్రారంభించామని మంత్రి చెప్పారు. కొన్ని మెట్రో నగరాల్లో మంచి నీటి కష్టాలు ఉన్నాయని, కానీ మన దగ్గర మంచినీటికి, కరెంట్‌కు ఇబ్బంది లేదన్నారు. పాతబస్తీ, ఇతర ప్రాంతాల్లో ఉన్న నోటరీ సమస్య త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహమూద్ అలీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను అవమానించడం దారుణం



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ వ్యవస్థను అగౌరవపరిచేటట్లు వ్యవహరించడం, ప్రోటోకాల్ పాటించక పోవడంపై మండిపడ్డారు. ఐపీఎస్, ఐఏఎస్‌లు ప్రభుత్వానికి తొత్తులుగా మారాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. భాజపా కార్యకర్త చనిపోతే అందుకు కారణమైన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై చర్యలెందుకు తీసుకోవడంలేదని నిలదీశారు. మంగళవారం నాడిక్కడ ఆమె మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలపై కూడా తప్పుడు కేసులు పెడుతూ.. వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మంత్రి అజయ్‌కుమార్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించి.. ఏ1 నిందితుడిగా చేర్చాలని డిమాండ్ చేశారు. 'రాష్ట్ర గవర్నర్, అందులోనూ ఒక మహిళ.. రిమోట్ ట్రైబల్ ఏరియాలో పర్యటిస్తున్నప్పుడు కనీస ప్రొటోకాల్ పాటించటం లేదు. ఐఏఎస్, ఏపీఎస్ అధికారులను కేంద్రం నియమిస్తుంది. అలాంటి వాళ్లు.. రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు తొత్తులుగా మారుతున్నారు. ఒక ఎస్పీ పర్యటనకు.. ఎవరైన ఎస్పై రాకపోతేనే చర్యలు తీసుకుంటారు. అలాంటి ఒక రాష్ట్ర గవర్నర్.. నక్సల్ ప్రభావిత రిమోట్ ట్రైబల్ ఏరియాల్లో పర్యటిస్తున్నప్పుడు ప్రొటోకాల్ పాటించట్లేదంటే.. రాష్ట్రం ఎలాంటి పరిపాలన ఉందో అర్థమవుతోందని మండిపడ్డారు. ఇది కేవలం గవర్నర్ గురించే కాదు.. ఒక రాజ్యాంగబద్ధమైన పద్ధతులుంటాయి. వాటిని పక్కకు పెట్టేసి.. ఎవరికి నచ్చినట్టు వాళ్లు చేస్తుంటే.. రాష్ట్రంలో చట్టం ఉందా.. అని ఆమె ఘాటుగా స్పందించారు. టీఆర్‌ఎస్ నాయకులు గవర్నర్ పై బాడీ షేమింగ్ కు పాల్పడటం సిగ్గు చేటన్నారు. రేవంత్ రెడ్డిని ఖమ్మం రాకుండా అడ్డుకునే దమ్ము ఎవరికీ లేదన్నారు. కమ్మ కులాన్ని అవమానిస్తూ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కేటీఆర్‌తో వ్యాపార భాగస్వామిగా చెప్పుకునే పువ్వాడ రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఖమ్మం సూసైడ్ కేసులో మంత్రిని ఎ–1 గా చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# ధాన్యం సేకరణపై సిఎం కెసిఆర్ ఆరా

**ఇబ్బందులు రాకుండా ముందుకు సాగాలని ఆదేశం ▪ కొనుగోలు కేంద్రాల ప్రారంభంపై మంత్రి వివరణ**

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో వ్యవసాయ రంగంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రగతి భవన్‌లో జరుగుతున్న ఈ సమావేశానికి వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఆ శాఖ అధికారులు హాజరయ్యారు. యాసంగి వరి ధాన్యం సేకరణ, ఏర్పాట్ల తీరుపై సీఎం సమీక్షించారు. వర్షాకాలం సాగు కోసం వ్యవసాయ శాఖ సన్నద్ధతపై కేసీఆర్ చర్చించారు. దళితబంధు పథకం అమలు తీరుతెన్నులను కూడా సీఎం సమీక్షిస్తున్నారు. ఇప్పటికే ధాన్యంసేకరణకు సిఎం కెసిఆర్ ఆదేశించడంతో జిల్లాల్లో ఏర్పాట్లు సాగుతున్నాయి. జిల్లాల్లో ధాన్యం సేకరణపై ఏర్పాట్లను మంత్రి నిరంజన్ రెడ్డి సిఎంకు సమావేశంలో వివరించారు.ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సిఎం ఆదేశించారు. మరోవైపు ఇప్పటికే జిల్లాల్లో ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు సాగుతున్నాయి. అలాగే దళితబంధుకు సంబంధించిన కార్యక్రమాలు కూడా సాగుతు న్నాయి. ఎప్పటిలాగానే రాష్ట్రం ధాన్యం సేకరిస్తుంది. మిల్లర్లు మిల్లింగ్ చేస్తారు, ఎఫ్‌సిఐ బియ్యం తీసుకుం టుంది. మొత్తంగా వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకుని, రెండు సీజన్లూ కలిపి 50 లక్షల ఎకరాలకు పరిమితం చేసుకుని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాల్సిన సమస్య. 2018లోనే నాబార్డ్ తన నివేదిక లో, తెలంగాణ రాష్ట్రం, విద్యుత్ బిల్లులతో కూడిన ఖరీదైన నీళ్ళ వినియోగం రీత్యా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా వరి, పత్తి సాగు తగ్గించుకుని, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల సాగు చేసుకుంటే మంచిదని స్పష్టమైన సూచన చేసింది. కానీ ఈ సూచనను గత మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పెడ చెవిన పెట్టి, రాష్ట్రాన్ని వరి వైపు నెట్టుకుపోయింది. అయితే పప్పు ధాన్యాల, నూనె గింజల, చిరు ధాన్యాల పంటలు తానే సేకరిస్తూ ముందుకు వస్తే, ప్రత్యామ్నాయ పంటలు వేసిన రైతులకు కూడా ఒక భరోసా ఉండేది. వాళ్ళు ధైర్యం చేసి ప్రత్యామ్నాయ పంటలు వేసినందుకు లాభం జరిగేది. కానీ ప్రభుత్వం ఆ పని చేయలేదు. ప్రత్యామ్నాయ పంటలకు వ్యాపారులు ఎంఎస్‌పి ఇవ్వడం లేదు. ప్రతీ సీజన్‌లో ప్రతి క్వింటాలుపై తెలంగాణ రైతులు 750 రూపాయలు నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అంచనా ప్రకారం సమగ్ర ఉత్పత్తి ఖర్చు క్వింటాలుకు 2738 రూపాయలు. ఖర్చు పరంగానే రైతులు క్వింటాలుకు నికరంగా 778 రూపాయలు నష్టపోతున్నారు. ఎకరానికి 20 క్వింటాళ్ల పంట పండితే రైతులకు న్యాయమైన ధర రాక కనీసం 15,000 రూపాయలు నష్టం జరుగుతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సాగు భూమి విస్తీర్ణం పెరిగింది. దాదాపు 60 లక్షల ఎకరాలలో వరి సాగవుతోంది. వరిపంటలో తెలంగాణ నెంబర్ వన్ అయింది. గత సీజన్‌లో రికార్డు స్థాయిలో కోటి టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయింది. నిజానికి, వరి ప్రధానంగా ఖరీఫ్ పంట. కానీ తెలంగాణ వాతావరణ పరిస్థితులు రబీలో వరిసాగుకు కూడా అనుకూలిస్తాయి. దాంతో యాసంగిలోనూ రైతులు వరి సాగుకు మొగ్గు చూపిస్తున్నారు. అదే ఇప్పుడు సమస్యగా మారింది.యాసంగి పంట ముడి బియ్యానికి



పెద్దగా అనుకూలించదు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరపట్టించే ప్పుడు వడ్లు విరిగిపోయి నూక అధికంగా ఉంటుంది. యాసంగి వరి ధాన్యాన్ని రా బియ్యం రూపంలో ఇవ్వాలని కేంద్రం అంటోంది. ధాన్యం సేకరణలో కేంద్రం తన విధానం స్పష్టం చేయడంతో, భవిష్యత్తులో రబీ ధాన్యం సేకరణలో ఎదుర్కోబోయే ఇబ్బందుల దృష్ట్యా, యాసంగిలో వరి బదులు ప్రత్యామ్నాయ పంటలవైపు మళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సూచించింది. పప్పు దినుసులు, నూనెగింజలు, అపరాలు, కూరగాయలవంటి ఇతర పంటలు సాగుచేయాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. కానీ రైతులు మాత్రం వరి సాగువైపు మొగ్గు చూపారు. ప్రత్యామ్నాయ పంటల విక్రయానికి మార్కెటింగ్, మద్దతు ధర వంటి అంశాలపై రైతులకు అనేక అనుమానాలున్నాయి. అంతేగాక రాష్ట్రంలో వరి సాగుకు తగిన సాగు నీరు, విద్యుత్ అందుబాటులో ఉన్నాయి. ఈ పరిస్థితిలో ప్రత్యామ్నాయ పంట సాగుకు రైతులను ఒత్తిడికి గురిచేస్తే రాజకీయంగా నష్టపోతామని కేసీఆర్ భావించి వుండవచ్చు. ఈ సమస్యలన్నీ సిఎం కెసిఆర్ సమీక్షించినట్లు సమాచారం. అలాగే దళితబందు కింద సాగుతున్నకార్యక్రమాల వివరాలను కూడా కెసిఆర్ ఆరా తీసారు.

## రాష్ట్ర ఆకాంక్షలు నెరవేరాలంటే మరో ఉద్యమం రావాలే..

**పాదయాత్రలో సెర్ప్ కమిటీ చైర్పర్సన్ ఇందిరా శోభన్**

**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో వలసలు తగ్గాయనడం పచ్చి అబద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఇందిరాశోభన్ అన్నారు. పాలమూరు జిల్లా ప్రజలు ఇప్పటికీ పొట్ట చేత పట్టుకొని హైదరాబాద్, ముంబై వంటి ప్రాంతాలకు వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం ఉదయం 10గంటలకు నాలుగో రోజు పాదయాత్రలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనికోసం అడ్డమీద ఎదురు చూస్తున్న కూలీలతో మాట్లాడారు. రాష్ట్రం వస్తే వలసలు ఆగిపోతాయని, తమ బతుకులు మారిపోతాయన్న కార్మికులు కలలు ఆవిరై పోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. ముషీరాబాద్ ఎక్స్ రోడ్ నుంచి మొదజలైన పాదయాత్ర..పఠాన్ బస్తి, జెమిమీ కాలనీ, ఫిష్ మార్కెట్, రాంనగర్, రాంనగర్ గుండు, ఆడిక్ మెట్ , నాగమయ్య కుంట, అంబేద్కర్ నగర్ కాలనీ, రీసాల వరకు మొత్తము 17కిలోమీటర్లు కొనసాగింది. దశాబ్దాలుగా హైదరాబాద్ ప్రజల దాహార్దిని తీర్చిన జంట జలాశయాలకు సమాధి కట్టాలనే ఆలోచన చేయడం దుర్మార్గమని ఆరోపించారు. 111 జీవో పరిధిలో వేల ఎకరాల తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకే కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ ప్రజల జీవితాల పట్ల ప్రభుత్వానికి ఏం మాత్రం బాధ్యత ఉన్నా 111 జీవో ఎత్తివేత నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆప్ నేత ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో 111 జీవో ఎత్తివేతకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాలుగో రోజు పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆదరణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పాదయాత్రలో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ అరాచకాలు దాడుల పట్ల భగ్గుమన్న బిజెపి

బిజెపి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు.. నిరసనలు.. దిష్టిబొమ్మ దహనాలు

అధికారం అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ దౌర్జన్యాలు .... దాడులు



**కరీంనగర్, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** కరీంనగర్ నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి టిఆర్ఎస్ అరాచకాలు దాడుల పట్ల కరీంనగర్ లో బిజెపి భగ్గుమంది.. ప్రజా సంగ్రామ యాత్రలో టిఆర్ఎస్ రాళ్ల దాడిని ఖండిస్తూ, ఇటీవల ఖమ్మంలో గణేష్ కార్యకర్త ఆత్మహత్య, కామారెడ్డి జిల్లా రామాయంపేటలో తల్లీ కొడుకుల బలవన్మరణాలతో ప్రమేయం ఉన్న టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మంత్రి పువ్వాడ అజయ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ అండదండలతో ఆ పార్టీ శ్రేణులు రెచ్చిపోతున్నారని, దౌర్జన్యాలు, అరాచకాల, దాడులు మితిమీరి పోయాయని, గద్వాల జిల్లాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ప్రజా సంగ్రామ యాత్రపై టిఆర్ఎస్ గుండాలు దౌర్జన్యం గా రాళ్ల దాడికి పాల్పడటాన్ని బిజెపి జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రతో టిఆర్ఎస్ ప్రభుత్వ పునాదులు కదులుతున్నాయని, కెసిఆర్ కు బీజేపీ అంటే వెన్నులో వణుకు పుడుతుందని, గద్వాల జిల్లాలో ప్రజల నుంచి యాత్రకు వస్తున్న అనూహ్య స్పందనను టిఆర్ఎస్ జీర్ణించుకోలేక దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. కెసిఆర్ ప్రభుత్వ కనుసన్నల్లోనే ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ రాళ్ల దాడి తో బిజెపిని భయ పెట్టాలనుకోవడం మూర?త్వమని, ఇది పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. శాంతియుతంగా జరుగుతున్న బండి సంజయ్ పాదయాత్రను గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం వేముల వద్ద టిఆర్ఎస్ శ్రేణులు బండి సంజయ్ పాదయాత్రను రాళ్ల దాడి తో ఎందుకు అడ్డుకోవాలని ప్రయత్నం చేసిందని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ శ్రేణులు రాళ్లదాడితో అక్కడి ప్రాంతంలో అలజడి సృష్టించడానికి ప్రయత్నించి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం అవివేకమన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు, టిఆర్ఎస్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుకోవాల్సిన కేసీఆర్ సర్కార్ నిద్రలో ఉండి, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఇలాంటి దిక్కుమాలిన చర్యలకు ఉసిగొల్పుతోందని విమర్శించారు .కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులకు తెగబడే సంస్కృతికి తెలంగాణరాష్ట్రం రావడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నియంతల వ్యవహరిస్తున్నారని, పలు సందర్భాల్లో దేశాన్ని కించపరుస్తూ అహంకారంతో అనేక వ్యాఖ్యలు చేశారని, ప్రధానిని సైతం దూషించే కుసంస్కారం కెసిఆర్ కే చెల్లిందన్నారు. అలాంటి కెసిఆర్ని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదర్శంగా తీసుకొని, తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో రెచ్చిపోయి దౌర్జన్యాలు, దాడులు చేస్తూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ప్రజలు టిఆర్ఎస్ దౌర్జన్యాలు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు కూడా జరగడం విచారకరమన్నారు. ముఖ్యంగా కామారెడ్డి జిల్లా రామాయంపేటలో జరిగిన తల్లీ కొడుకుల బలవన్మరణం,ఖమ్మం జిల్లాలో బిజెపి కార్యకర్త గణేష్ ఆత్మహత్య లే ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. రామాయంపేటలో తల్లి కొడుకుల బలవన్మరణం లో టిఆర్ఎస్ ప్రముఖుల పాత్ర స్పష్టంగా ఉందని, ఆత్మహత్యకు పాల్పడ్డవారి వీడియో సందేశం తోనే ఇది బహిర్గతం అయిందన్నారు. అలాగే ఖమ్మం జిల్లాలో బీజేపీ కార్యకర్త గణేష్ ఆత్మహత్య యత్నం లో స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ పేరు మరణవాంగ్మూలం లో చెప్పినా కేసు నమోదు చేయకపోవడం దారుణమన్నారు. ఈ రెండు దురదృష్ట కర సంఘటనల్లో మృత బాధితులు టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మంత్రులు, పోలీసుల వేధింపులు తాళలేక ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలతో కెసిఆర్ సర్కార్ గుండాయిజం పాలనకు అద్దం పడుతుందన్నారు. తెలంగాణ లో కెసిఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని, కెసిఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పై సంఘటనలకు కారకులైన టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, పోలీసులతో పాటు మంత్రి పువ్వాడ అజయ్ పై కఠిన చర్యలు చేపట్టాలని, రామాయంపేట, ఖమ్మం ఘటన లపై టిఆర్ఎస్ ప్రభుత్వం సి.బి.ఐ ఎంక్వైరీ చేయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డి.శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, జానపట్ల స్వామి, సిద్ధి సంపత్, సుధాకర్ పటేల్, మాడుగుల ప్రవీణ్, ఎన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, దుబాల శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, సొమిడి వేణు, పెద్దపల్లి జితేందర్, అనూప్, బండ రమణారెడ్డి, నాగసముద్రం ప్రవీణ్, అవుదుర్తి శ్రీనివాస్, పాదం శివరాజ్, సంతోష్, రతన్, కెంచ శేఖర్, మంథని కిరణ్, జాడీ బాల్రెడ్డి, కూర మహిపాల్ రెడ్డి, దేశి శిల్ప, రాగి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ ప్రమాణాల సంస్థ(బిఐఎస్) కేర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోండి

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** నాణ్యతా ప్రమాణాలను తెలుసుకునేందుకు భారతీయ ప్రమాణాల సంస్థ(బిఐఎస్) కేర్ యాప్ ను డౌన్లోడ్ చేయండి వస్తువులు, ఆభరణాల నాణ్యత ప్రమాణాలను గుర్తించేందుకు భారతీయ ప్రమాణాల సంస్థ(బిఐఎస్)కేర్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లీగల్ మెట్రాలజీ, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ విభాగాలు అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో భారతీయ ప్రమాణాల సంస్థ కేర్ యాప్ పై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వస్తువులు, ఆభరణాల యొక్క నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు లీగల్ మెట్రాలజీ, జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ శాఖల గురుకులాలు, పాఠశాలలు, వసతి గృహాలలో ప్రతి రోజు వాడే వస్తువుల నాణ్యతను గుర్తించేందుకు బిఐఎస్ కేర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆభరణాల నాణ్యత గుర్తించేందుకు హెచ్ యు ఐ డి నెంబరు బి ఐ ఎస్ కేర్ యాప్ లో ఉపయోగించడం ద్వారా వాటి విశ్వసనీయతను తెలుసుకోవచ్చని తెలిపారు. పాఠశాలలో వస్తువుల నాణ్యత ప్రమాణాలను గుర్తించేందుకు బీ ఐ ఎస్ కేర్ యాప్ ను మండల విద్యాధికారులు డౌన్లోడ్ చేసుకొని గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి ని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ విభాగాలు బి ఐ ఎస్ కేర్ యాప్ డౌన్లోడ్ చేసుకొని మెటీరియల్ యొక్క నాణ్యతను గుర్తించాలన్నారు.భారతీయ ప్రమాణీక సంస్థ కేర్ యాప్ ను అన్నీ స్కూల్స్ లలో, షాపులలో, గురుకుల పాఠశాలల్లో కే.జి.వి.పి, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్ వాడీ కేంద్రలలో డౌన్లోడ్ చేసుకొని నాణ్యత ప్రమాణాలను చెక్ చేయాలన్నారు. భారతీయ ప్రమాణాల సంస్థ హైదరాబాద్ డైరెక్టర్ కే వీ రావు మాట్లాడుతూ ఐఎస్ఐ మార్క్ ఉన్న వస్తువులను మాత్రమే వినియోగించుకునేలా జిల్లా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఐ.ఎస్.ఐ. మార్క్ ఉన్న వస్తువుల నాణ్యత ప్రమాణాలు మరియు బహిరంగ మార్కెట్ నుండి సేకరించి నమూనాలను పరీక్షించడం ద్వారా ఆ వస్తువుల యొక్క నాణ్యత పర్యవేక్షించాలని తెలిపారు. బి.ఐ.ఎస్. కేర్ యాప్ ను ఉపయోగించడం ద్వారా ఐ.ఎస్.ఐ మార్క్ ఉన్న వస్తువుల లైసెన్స్ తయారీదారుల వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. భారతీయ ప్రమాణాల సంస్థ జాయింట్ డైరెక్టర్ శివ ప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బి ఐ ఎస్ కేర్ యాప్ గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్యాం ప్రసాద్ లాల్, లీగల్ మెట్రాలజీ జిల్లా అధికారి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజమనోహర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్, డియం సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి , జిల్లా గిరిజన సంక్షేమ అధికారి గంగారాం, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మధుసుదన్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నేతనియల్, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ వికాసానికి

## ఉపయోగపడే పరిశోధనలు రావాలి

ఆచార్య ఎస్ మల్లేష్




**కరీంనగర్, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "సామాజిక శాస్త్రాల పరిశోధనలో దత్తాంశ విశ్లేషణ సాధనాలు" అంశంపై ఒకరోజు జాతీయస్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) నిధుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యశాల ప్రారంభ సమావేశానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్ మల్లేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి కీలకోపన్యాసం చేశారు. వారు ప్రసంగిస్తూ "చిత్తశుద్ధి మరియు అంకితభావంతో పరిశోధనలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సామాజిక శాస్త్ర విభాగాల్లో పరిశోధనలకు సామాజిక సమస్యల పట్ల అవగాహన అవసరమన్నారు. పరిశోధన ద్వారా సూచించబడిన అధ్యయన పరిష్కారాలు సమాజానికి ఉపయోగపడాలని తెలియజేశారు. ఈ కార్య శాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు డాక్టర్ కె. రాజేంద్రంతోపాటు ఇందుకు కృషి చేసిన కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. రామకృష్ణను అభినందించారు". ఈ సందర్భంగా అధ్యక్ష ఉపన్యాసంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె రామకృష్ణ మాట్లాడుతూ, "డిగ్రీ స్థాయిలోనే పరిశోధనలకు విద్యార్థులు బాటలు వేసుకోవాలని హితబోధ చేశారు. పరిశోధనల్లో గుణాత్మకతకోసం ఈ కార్యశాలను సద్వినియోగపరచుకోవాలని పాల్గొన్న పరిశోధకులకు సూచించారు" అనంతరం జరిగిన ద్వితీయ సమావేశానికి శాతవాహన విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర సహాయక ఆచార్యురాలు డాక్టర్ కె శ్రీవాణి ప్రధాన వక్తగా విచ్చేసి, "సామాజిక శాస్త్ర పరిశోధనలో సమాచార సేకరణకు ఉపయోగించాల్సిన పద్ధతుల గురించి విశ్లేషిస్తూ, ప్రశ్నావళి, సర్వేలు మరియు ఇంటర్వ్యూలు మొదలగునవి పరిశోధన గుణాత్మకను పెంచుతాయన్నారు". మరొక ప్రముఖ వక్తగా విచ్చేసిన డాక్టర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, "సమాచారాన్ని విశ్లేషించడం కోసం నమూనాలు, పరికరాలు, గణాంకాలు మొదలగు వాటిని సరైన రీతిలో ఉపయోగించుకొని పరిశోధన ఫలితాలను ఆవిష్కరించాలన్నారు". మధ్యాహ్నం జరిగిన తృతీయ సదస్సులో ప్రధాన వక్తగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన మేనేజ్ మెంట్ విభాగ ఆచార్యులు డాక్టర్ రాజశేఖర్ ప్రసంగిస్తూ, "సామాజిక శాస్త్ర పరిశోధనల్లో ఆశించిన ఫలితాలు రావడానికి ఉపయోగించే యస్.పి.యస్.యస్. సాఫ్ట్ వేర్ సాంకేతిక పద్ధతుల గురించిన సమగ్ర విషయాలు ప్రతినిధులతో పంచుకున్నారు". అనంతరం జరిగిన ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వరప్రసాద్ ప్రసంగిస్తూ, "పరిశోధనల్లో సమాచారం సేకరించడానికి కావలసిన వనరుల గురించి తెలియజేస్తూ వాటిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో పలు సూచనలు చేశారు". కార్యశాల నిర్వాహకులు అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ కె.రాజేంద్రం, గోపాలకృష్ణ మరియు డాక్టర్ పురుషోత్తం తదితరులు అతిథులను శాలువా మరియు జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై నిర్వహించిన వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హిమబిందు, ఐక్యూఏసి సమన్వయకర్త డా. ఎస్. ఓదెలు కుమార్, అకాడమిక్ సమన్వయకర్త డా. టి. శంకర్, స్టాఫ్ సెక్రటరీ డా. ఏ. శ్రీనివాస్ అధ్యాపకులు డా.వి. భిక్షపతి, డా. వి.వరప్రసాద్, పి.రాజు, శ్రావణ్, ప్రవీణ, సుధాకర్, రాంకిషన్, రాజేందర్, నాయుడు లతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల నుండి 80 మంది అధ్యాపకులు మరియు పరిశోధకులు పాల్గొన్నారు.

## తెలంగాణను సంపూర్ణ ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా 44 రకాల వైద్య పరీక్షలు

హెల్త్ ప్రొఫైల్ అమలు

అందరికీ ఆరోగ్యం కోసం హెల్త్ క్యాంపుల నిర్వహణ

విద్య, వైద్యం పై కోట్లాది రూపాయల ఖర్చు

రాష్ట్ర బీసీ సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి అన్నారు. ఆజాదీక అమృత్ మహోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. విద్యతోపాటు వైద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాల%అవ% సంకల్పంతో హెల్త్ ప్రొఫైల్ అనే గొప్ప పథకాన్ని చేపట్టామని తెలిపారు. ఇటీవల టీ -హబ్ ద్వారా44 రకాల పరీక్షలను ఉచితంగా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అత్యాధునిక వైద్య సదుపాయాలు, ఆస్పత్రులు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. మహిళలకు మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉచితంగా కాన్పులు చేసి కెసిఆర్ కిట్ లను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు వైద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఇంట్లో ఉన్న వారందరికీ ఉచిత పరీక్షలు నిర్వహించి ఎలాంటి ట్రీట్మెంట్ ఇవ్వాలనేది నిర్ణయిస్తామని జిల్లావాసులు ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధి ముదిరాక ముందే ప్రతి 3-6 నెలల ఒకసారి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కరోనాను అరికట్టడానికి లో కరీంనగర్ జిల్లా ముందు స్థానంలో నిలిచిందన్నారు. కరోనా విశ్రంబిస్తున్న వేళ ఇంటింటికి జ్వర సర్వే నిర్వహించి కరోనా కిట్ లను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామని ప్రతి ఒక్కరూ ఏం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం స్టేడియంలో స్పెషలిస్ట్ డాక్టర్ల చే నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను మంత్రి పరిశీలించారు. నగర మేయర్ వై సునీల్ రావు మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి విరివిగా నిధులను కేటాయిస్తోంది అన్నారు. పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఉద్దేశంతో వైద్య సదుపాయాలను కల్పిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు బస్తీ దవాఖాన లు ఏర్పాటు చేసి మంచి వైద్యం అందిస్తున్నారు. వైద్య సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, జిల్లా పరిషత్ కనుమల్ల విజయ, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చల్ల స్వరూపరాణి హరి శంకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జువేరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రత్నమాల, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సాజీదా, కార్పొరేటర్లు తోట రాములు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వేంకటేశ్వరస్వామి వారిని దర్శనం చేసుకున్న తెలంగాణ ఉద్యమకారులు.



**కరీంనగర్, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** తెలంగాణ ఉద్యమకారులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామి వారిని ఈరోజు బ్రేక్ సమయంలో దర్శనం చేసుకోవడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కరీంనగర్ జిల్లా నాయకులు దర్శనం చేసుకుని గత ఇరవై సంవత్సరాల క్రితం ఇదే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తెలంగాణ ప్రజల యొక్క ఆకాంక్ష నెరవేర్చడానికి ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీని స్థాపించారు దాదాపు ఇరవై ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న శుభా సందర్భంగా అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తున్న కేసీఆర్ రానున్న రోజులలో ఈ దేశ ప్రజలకు సేవలు చేసే విధంగా జాతీయ స్థాయిలో ఉన్నటువంటి ప్రజలకోసం మరింతగా పనిచేసే భాగ్యాన్ని కలిగించాలని కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు కేసిఆర్ మరియు ప్రజలందరికీ ఆయుఆరోగ్యాలు, సుఖసంతోషాలను ఇవ్వాలని కోరుకోవడం జరిగింది. సర్దార్ రవీందర్ సింగ్ వెంట దర్శనం చేసుకున్నవారిలో తెలంగాణ ఉద్యమకారులు మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు సాదవేణి శ్రీనివాస్, గుంజపడుగు హరిప్రసాద్, పెండ్యాల మహేష్, కెమసారం తిరుపతి, దండబోయిన రాము, తోట మధు, జంగలపల్లి కుమార్, వొల్లల శ్రీనివాస్ గౌడ్, చేంద్రశేకర్ యాదవ్, సురేందర్ రెడ్డి, ఠాకూర్ సాయి సింగ్, ప్యాట సురేష్, గుర్రం అశోక్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలన కొరకు కృషి చేస్తున్న నేత్ర సంజీవుడు

గవర్నర్ తమిళిసై



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం గిరిజన ప్రాంతములో అంధత్వ నిర్మూలన కొరకు విశేష కృషి చేస్తున్న గంజికుంట్ల సంజీవరావు, నేత్ర వైద్యాధికారి ఏరియా ఆసుపత్రి, మణుగూరు 1995 వ సంవత్సరం ఆగష్టు 24న పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగంలో చేరిన నాటి నుండి మన్యంలోని ప్రతి గ్రాములో గ్రామీణ కంటి వైద్య శిభిరాలు నిర్వహించి కంటి శుక్లాలు ఉన్న వారి కోసం లయన్స్ క్లబ్స్, వాసవీ క్లబ్ లను సంప్రదించి, శిభిరాలు నిర్వహింపచేసినారు. ఖమ్మం, వరంగల్, హైద్రాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వందలకొద్ది పేషెంట్స్ ని బస్సుల ద్వారా, రైలు ద్వారా తీసుకెళ్ళి కంటి ఆపరేషన్ల అనంతరం వారి గ్రామాలకు తరలించేవాడు. అన్నీ తానై ముందుండి నడిపించేవాడు. సంజీవరావు చేస్తున్న అంధత్వ నిర్మూలన కార్యక్రమాలు మెచ్చిన కలెక్టర్స్ గిరిధర్, అరవిందకుమార్, శశిభూషణ్ కుమార్, ఉషారాణి లాంటి వారు ఎందరో ఐ.ఏ.యస్. ఆఫీసర్లు సుమారు 23 సార్లు అవార్డ్స్ అందించినారు. రాష్ట్ర ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, రోషయ్య లాంటి వారి నుండి ప్రశంసలు, అవార్డ్స్ లు అందుకున్నాడు. గత 3 సం.రాల నుండి కంటి ఆపరేషన్లు లేక బాదపడుతున్న పేషెంట్స్ ని చూసి, స్థానిక యం.ఎల్.ఏ. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ని సంప్రదించి వారి ద్వారా హైద్రాబాద్ లోని పుష్పగిరి కంటి ఆసుపత్రి నం 401 కంటి ఆపరేషన్లు భద్రాచలం లోని డా? యస్.యల్. కాంతారావు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నేటి వరుక 385 కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఇంకా 115 కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుందని నేత్ర వైద్యాధికారి జి. సంజీవరావు తెలిపినారు. ఈ నెల 11వ తారీఖున తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై చేతుల మీదుగా కళ్ళజోళ్ళను కంటి ఆపర్షన్లు చేయించుకున్న వారికి ఇప్పించడం జరిగింది.

## ఉమేష్ చంద్ర నగర్ గ్రామంలో ఇల్లు దగ్ధం

ఆర్థిక సహాయం అందించిన పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం

బియ్యం, దుస్తులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ.



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** పినపాక మండలం లోని టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఉమేష్ చంద్ర నగర్ గ్రామానికి చెందిన కురసం బద్రు అనే రైతు ఇల్లు కాలిపోవడంతో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం సమక్షంలో ఆ కుటుంబానికి బట్టలు, బియ్యం అందజేశారు. బాధిత కుటుంబానికి రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇల్లు ఇప్పించడం జరుగుతుందని గొడిశాల రామనాథం తెలిపారు. ముందు ముందు ఆర్థిక సహాయం కూడా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె మదర్ సాహెబ్, జక్కా వెంకటేశ్వర్లు, పోకల కేశ అర్జున్ రావు, మాజీ సర్పంచ్ గుండపు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బండి యాత్ర హాస్యాస్పదం

మండిపడ్డ మంత్రి సబిత

**రంగారెడ్డి, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర హాస్యాస్పదంగా ఉందనివిద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న బీజేపీ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కందకూరు మండలంని మీర్ఖాన్పేట్ గ్రామంలో ఈ నెల 27న నిర్వహించే ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ.. మండల టీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన పార్టీ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని తెలిపారు. సంజయ్ చేస్తున్న యాత్ర ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఉద్యమ పార్టీ టీఆర్ఎస్ను ప్రజలు ఆదరించాలని కోరారు. ప్రధాన చౌరస్తాలో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని సూచించారు.

## లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు బదిలీ

### ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లా అధికారులు



**ములుగు, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు సేవలు జిల్లా సమగ్రాభివృద్ధికి చాలా దోహదపడ్డాయని వారు విధినిర్వహణలో చాలా చురుకుగా పని చేశారని వారు ఆకస్మాత్తుగా ఈ జిల్లా నుండి కరీంనగర్ కు బదిలీపై వెళ్లడం చాలా బాధాకరం అని జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య అన్నారు మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు బదిలీపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంజనేయులు నాకు రెండున్నర సంవత్సరాలుగా సుపరిచితులు జిల్లా పోస్ట్ మెట్రిక్ ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ బిసి వెల్ఫేర్ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పెండింగ్ లేకుండా సేవలు అందించారని వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈ జిల్లాను వదిలి వెళ్లడం చాలా బాధగా ఉందని ఈ జిల్లాలోనే పని చేయడానికి నేను చాలా ప్రయత్నించానని ఉన్న సర్వీస్ ఇక్కడే పూర్తి చేసి పదవీ విరమణ చేయాలని అనుకున్నానని కానీ కరీంనగర్కు అకస్మాత్తుగా బదిలీపై వెళ్లానని ఇక్కడ జిల్లా అధికారులు నాకెంతో సహకారం అందించారని ఇకనుండి వెళ్ళటం కుటుంబాన్ని వీడి వెళ్లిన అంతగా బాధగా ఉందని కన్నీరు పర్యంతమయ్యారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వై వి గణేష్ డి ఆర్ వో రమాదేవి కలెక్టరేట్ ఏవో కార్యాలయ సిబ్బంది వారికి ఆత్మీయ వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి కలెక్టరేట్ సూపరిండెంట్ విశ్వ ప్రసాద్ కలెక్టరేట్ ఏవో విజయ్ భాస్కర్ డి పి ఆర్ ఓ ప్రేమ లత జిల్లా అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వైయస్ షర్మిల పోడు భూముల హక్కుల పోరాటం

### ములుగు జిల్లా అధ్యక్షులు రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి



**ములుగు, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** జిల్లాలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ములుగు జిల్లా అధ్యక్షుడు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 25 వ తేదీన వైయస్ షర్మిలమ్మ పోడు భూముల సమస్యలపై భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు విద్య ఉద్యోగం రాజకీయ మౌలిక సదుపాయాలు పొందలేక బాహ్య ప్రపంచానికి అభివృద్ధికి ఆమడ దూరంలో నివసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్సార్ హయాంలో 2009లో పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులకు హక్కు కల్పిస్తే నేటి ప్రభుత్వమైనా అధికారపార్టీ పోడు భూములు లాక్కుంటూ ఆదివాసులను ఆత్మహత్య చేసుకునేలా ఫారెస్ట్ పోలీసు శాఖల ద్వారా ప్రభుత్వం దురాక్రమణలకు పాల్పడుతుంది అని విమర్శించారు వైఎస్ఆర్ హయాంలో ఫీజు రియంబర్స్మెంట్ ఇండ్లు స్పెషల్ డి ఎస్ సి లో ట్రైబల్ బెటాలియన్ ద్వారా ఏడవ తరగతి వరకు ఉద్యోగాలు కలిపిస్తే నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు నిధులు నియామకాల పేరుతో ఏర్పడ్డ రాష్ట్రంలో ఉద్యోగుల ఊసు లేకుండా కుటుంబ నియంత పరిపాలన చేస్తూ అన్ని సామాజిక వర్గాలను దోపిడీ చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో వైయస్సార్ సంక్షేమం పాలన తీసుకురావాలని అన్నారు దేశంలో ఎక్కడలేని విధంగా గిరిజనులకు ఆదివాసి డిక్లరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ఆదివాసులు ఆదివాసీ సంఘాలు భారీగా తరలి వచ్చి సభ విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షుడు అన్న తిరుపతి దళిత విభాగం అధ్యక్షుడు మైదం బాబు ప్రచార కార్యదర్శి ఏషిక బిక్షపతి ఆదివాసీ గిరిజన విభాగం జిల్లా అధ్యక్షుడు వీసం నాగేశ్వరరావు మండల అధ్యక్షుడు కొండబోయిన దిలీప్ బల్ల ప్రతాప్ బాగే నరసింహులు వీరారెడ్డి ముడిక సంతోష్ మహమ్మద్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ నిర్మాణాలను పరిశీలించిన సిఎం కెసిఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున నూతనంగా నిర్మిస్తున్న సచివాలయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం సాయంత్రం వచ్చారు. సచివాలయ నిర్మాణ పనులను సీఎం పరిశీలిస్తున్నారు. సమీకృత సచివాలయం పనులు ఇప్పటికే 70 శాతం పూర్తయ్యాయి. దసరా పండుగ నాటికి కొత్త సచివాలయంలో అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో కొత్త సెక్రటేరియట్ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు సీఎం కేసీఆర్ సచివాలయ నిర్మాణ పనులను పరిశీలించిన విషయం విదితమే. పనులు వేగంగా పూర్తి చేయాలని నిర్మణ సంస్థలను ఆదేశించారు. సిఎం వెంట మంత్రి వేముల, అధికారులు ఉన్నారు.



## గడిచిన 4 యేండ్ల నుండి ఒక్క పెన్షన్ కూడా ఇవ్వని దుస్థితి

### అర్హులైన పేదలకు పెన్షన్ మంజూరు చేయాలి



**ములుగు, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని రామచంద్రపురం చంద్రుతండా కొడిశలకుంట గ్రామాలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పల్లె పల్లెకు సీతక్క కార్యక్రమం లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం కొడిశల కుంట భూపాలనగర్ చంద్రుతండా శివ తండా రామచంద్రపూర్ నిమ్మ నగర్ మాన్ సింగ్ తండా హీప్ర తండా లకావత్ తండా గర్తురు తండా భాగ్య తండా గ్రామాలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు సీతక్క కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికలలో కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు పోరాటం చేస్తామని యసంగి వరి ధాన్యం వెయ్యద్దు వరి వేస్తే ఉరి అన్న కెసిఆర్ అయన ఫామ్ హౌస్ లో 150 ఎకరాలలో వరి సాగు చేసిండు రైతులకు ఒక న్యాయం ముఖ్య మంత్రి కెసిఆర్ కు ఒక న్యాయమా వరి వేయ్యద్దు అని చెప్పడం ములన వేలాది ఎకరాలు సాగు భూములు బీడు భూములుగా మారాయి అని ముఖ్య మంత్రి కెసిఆర్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు గ్రామాల ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు చిన్న తండా లను గుడాలను గ్రామ పంచాయితీ లుగా చేసినప్పటికీ నిధులు లేక సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు 57 యేండ్లు దాటిన వాళ్లకు పెన్షన్ ఇస్తాం అని చెప్పిన ముఖ్య మంత్రి గత 4 యేండ్ల నుండి ఒక్క పెన్షన్ కూడా ఇవ్వని పరిస్థితి ఈ రాష్ట్రం లో ఉందని వృద్ధులకు వికలాంగులకు సదరన్ క్యాంప్లు పెడుతున్నారు తప్పాఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని బుసిగాని కుంట నుండి వచ్చే కెనాల్ ద్వారా రామచంద్రపూర్ కోడిషల కుంట గ్రామాలకు సాగు నీరు అందించాలి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానో త్ రవి చందర్ ఫిషర్ మేన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుస వడ్ల వెంకన్న మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా చిట మట రఘు సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వాకిటి రామకృష్ణ రెడ్డి సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి మహిళ నాయకురాలు సృజన ఎస్సీ సెల్ ములుగు మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవ్ సింగ్ సర్పంచ్ భూక్యా అమర్ సింగ్ ఎండీ అహ్మద్ పాషా ఎంపీటీసీ మావురాపు తిరుపతి రెడ్డి ఏటూరునాగారం మండల ఉపాధ్యక్షులు వావిలాల చిన్న ఎల్లయ్య సహకార సంఘం వైస్ చైర్మన్ బాలరాజు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గడ్డల నవీన్ గ్రామ కమిటీ అధ్యక్షులు బానోత్ జోషి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బాలరాజు నాయక్ బానోత్ రాము సాంబయ్య రాజు వార్డు సభ్యులు హన్మంతు బానోత్ బాలాజీ మాజీ సర్పంచ్ ఎండీ నాజీరుద్దిన నర్సింహా వార్డు సభ్యులు మంజ్యా విజేందర్రెడ్డి ఉపసర్పంచ్ కుందురి తిరుపతి రెడ్డి ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ కృష్ణ భూక్యా కిస్టూ భూక్యా లింబా గుగులోత్ లక్ష్మాదరవత్ శంకర్ అశోక్ లక్పతి భౌసింగ్ తులిస్య తారక్ మేడం రమణకర్ తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రాజేష్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** మంగళవారం కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామ నివాసి గడ్డం రాజేష్ భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే హాస్పిటల్కి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎంపీటీసీ కమటం నరేష్,ఎర్ర సురేష్,ఓరుగంటి రమేష్, పర్వత నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగానికి ప్రాధాన్యం ఇస్తున్న సిఎం కెసిఆర్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



**సంగారెడ్డి, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** పేదలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని కోహీర్ మండలం ఖిలాల్పూర్ గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ వైద్య రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణలోని ప్రతి పౌరుడు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే ప్రతి సబ్ సెంటర్ నిర్మాణానికి రూ.20 లక్షలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేయాలని, తద్వారా అధిక లాభాలు సాధించవచ్చని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా రేజింతల్లోని స్వయంభు సిద్ధి వినాయకుడిని మంత్రి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన పాలీహౌస్ను సందర్శించారు. అందులో సాగవుతున్న రంగురంగుల క్యాప్సికం, గెర్కిన్ పంటను పరిశీలించారు. సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్, ఆదాయం వంటి వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వినియోగిస్తున్న సాంకేతికత, సాగు పద్దతులపై స్థానిక రైతులకు అవగాహన కల్పించాలని హరీశ్రావు పాలీహౌస్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం మాణిక్రావుతో కలిసి మంత్రి జహీరాబాద్ మున్సిపాలిటీలో పరిధిలో నగరబాటలో భాగంగా పలు వార్డుల్లో సైకిల్పై పర్యటించారు. క్షేత్రస్థాయిలో మహిళలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## యాదాద్రికి కిలో బంగారం సమర్పించిన మంత్రి పువ్వాడ


### ప్రగతిభవన్లో సీఎం కెసిఆర్ను కలిసి ఆశీర్వాదాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** దతన పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజల తరఫున మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ గోపురం స్వర్ణ తాపడానికి 1 కిలో బంగారాన్ని ఆలయ అధికారులకు అందజేసారు. ఆలయానికి చేరుకని ఇవో గీతకు బంగారాన్ని అందచేశారు. అనంతరం మంగళవారం ప్రగతి భవన్ కు వచ్చి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పువ్వాడ అజయ్ కుమార్ ను ఆశీర్వదించిన సీఎం కెసిఆర్, పవిత్రమైన దైవకార్యం లో భాగస్వామ్యం అయినందుకు ఆయనను శాలువాతో సత్కరించారు. పువ్వాడ అజయ్ కుమార్తో పాటు ఆయన సతీమణి వసంత లక్ష్మి, కుమారుడు డా.నయన్ రాజ్ లు కూడా సిఎంను కలిసిన వారిలో వున్నారు. ఇకపోతే గ్రీన్ఇండియా చాలెంజ్లో భాగంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన పుట్టినరోజును పురస్కరించుకొని.. మినిస్టర్ క్వార్టర్స్లో ఆయన సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి, తనయుడు డా. పువ్వాడ నయన్ తో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ముందు చూపుతో చేపట్టిన హరితహారం గొప్ప ఫలితాలను ఇస్తుందన్నారు. హరితహారానికి కొనసాగింపుగా ఎంపీ సంతోష్ కేసీఅర్ గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతిని పరిరక్షించాలని, వీలైనన్ని మొక్కలు నాటాలని కోరారు. మొక్కల వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం సంతోషంగా ఉందన్నారు.

## టిఆర్ఎస్తో కాంగ్రెస్ పొత్తు ఉండదు

- ఉంటే నాలాంటి వాళ్లు పార్టీలో ఉండరు
- దామోదర రాజనర్సింహ సంచలన వ్యాఖ్యలు
- ధాన్యం కొనుగోళ్లపై సిబిఐ విచారణకు యాష్కీ డిమాండ్



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (అక్షర వెలుగు):** వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్తో కాంగ్రెస్ పొత్తు ఉండబోదని, ఒకవేళ అలాంటిదే జరిగితే తనలాంటి చాలా మంది నాయకులు పార్టీలో కొనసాగరని మాజీ డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ పని అయిపోయిందన్నారు. అందుకే పీకే కేసీఆర్ తో తెగదెంపులు చేసుకున్నారని పేర్కొన్నారు. త్వరలోనే పీకే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిపిన ఆయన... గుజరాత్ పీసీసీకి పీకే ప్రెసిడెంట్ కావొచ్చని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది మేలో ఎన్నికలు జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ను గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో సానుభూతి ఉందని, దాన్ని తమ నాయకులు వాడుకోవాలని సూచించారు. ఇదిలావుంటే రైతుల ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంపై సీబీఐ విచారణ జరగాలని, కేసీఆర్ కుటుంబంపై ఈడీ విచారణ జరపాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ డిమాండ్ చేశారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రౌడీ గా మారిపోయి పోలీసులను గుప్పిట్లో పెట్టుకుని భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఏడేళ్ల నుంచి రాష్ట్ర సమితి రాబందుల సమితి గా మారిందన్నారు.

## కాల్వపల్లి గ్రామాన్ని వెంటాడుతున్న పారిశుధ్య సమస్య



**ములుగు, ఏప్రిల్ 19(అక్షర వెలుగు):** తాడ్వాయి మండలంలోని కాల్వ పల్లి గ్రామంలో సైడ్ డ్రయినేజీ కాలువలు పరిశుభ్రంగా ఉంచడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్న ఆరోపణలు వస్తున్నాయి స్వచ్ఛ భారత్ దిశగా అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని తూతూ మంత్రంగా పాలన సాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారంపై ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ అధికారులు కాలం గడుపుతున్నారని విమర్శలు వస్తున్నాయి గతంలో ఎన్నికైన సర్పంచ్ జెడ్పిటిసి ఎన్నికల్లో అవకాశం రాగానే జడ్పిటిసి గెలిచి వైస్ చైర్మెన్ గా వెళ్లడంతో కాల్వపెల్లి లో ఉన్న ఉప సర్పంచ్ యే సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహిస్తూన్నారు అయితే వారు గ్రామ పాలన పై సరైన శ్రద్ధ వహించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కాల్వపల్లి పంచాయతీ కార్యదర్శి కూడా పారిశుధ్యం పైదృష్టి సారించిన దాఖలాలే లేవని ప్రజలు విమర్శిస్తున్నారు గ్రామంలోని వీధులను శుభ్రం చేయడం సైడ్ కాలువలోని మురుగు తొలగించడంలో విఫలమయ్యారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు ల డ్రయినేజీ వ్యవస్థ దుర్గంధంతో పూర్తిగా స్తంభించిపోయింది దుర్వాసన వెదజల్లుతోంది ఈగలు దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది కనీసం నెలకు ఒకసారైనా బ్లీచింగ్ చేయలేని పరిస్థితి నెలకొంది సిమెంట్ రోడ్డు నిర్మించడం మాత్రమే మా పని సైడు కాలువలు మా పని కాదని అలాగే వదిలేసి వెళ్లడంతో పారిశుధ్య సమస్య ఉత్పన్నమవుతుందని వారు వాపోతున్నారు కాల్వ పెల్లి లోని సైడు కాలువలు వ్యర్థాలతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతూ పందులకు ఆవాసాలుగా మారి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పారిశుధ్యం పై శ్రద్ధ వహించి అశ్రద్ధ గా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com